మరో ప్రజా సంకల్పం

శుక్రవారం, 16 అక్టోబరు 2026 | Evening News Bulletin | పేజీలు : 8

ప్రతి రోజూ సాయంత్రం మరో ప్రజాసంకల్పం ఈ-పేపర్‌లో వచ్చే సమాచారం కోసం ఈ QR కోడ్‌ను స్కాన్ చేసి వాట్సాప్ ఛానల్‌లో జాయిన్ అవ్వండి.



పుంగనూరులో ఎంపీ మిథున్ రెడ్డి కాన్వాయ్ పై దాడి చేస్తున్న పచ్చగూండాలు



ఎంపీ మిథున్ రెడ్డి పై పచ్చగూండాల దాడి

పచ్చ మూకల జంగిల్ రాజ్

వైయస్సార్ సీపీ లోక్ సభాపక్ష నేత మిథున్ రెడ్డిపై హత్యాయత్నం

- రాళ్లు, కర్రలతో దాడులతో విధ్వంసకాండ
- రాయచోటిలో పట్టపగలే పచ్చమూకల స్వైరవిహారం
- నామినేషన్ వేసేందుకు వెళ్తుండగా అడ్డగించి దాడులు
- మిథున్ రెడ్డి భద్రతా సిబ్బందికి గాయాలు
- రాయచోటి వైయస్సార్ సీపీ ఆఫీసుకు నిప్పుపెట్టిన టీడీపీ గూండాలు
- వైయస్సార్ సీపీ నేతల కార్లు ధ్వంసం, నిప్పంటించిన పచ్చ మూకలు
- ఎంపీ మిథున్ రెడ్డిని నామినేషన్ కేంద్రంలో ఓ గదిలోకి తీసుకెళ్లిన పోలీసులు
- గేట్లు తోసుకుని మిథున్ రెడ్డిపై దాడి చేసేందుకు టీడీపీ కార్యకర్తల యత్నం
- 3 గంటలు వేచిఉన్నా నామినేషన్ స్వీకరించేందుకు అధికారుల ససేమిరా
- చివరకు జిల్లా ఎస్పీ వాహనంలో మిథున్ రెడ్డి తరలింపు
- టీడీపీ అరాచకంపై ఈసీ, హైకోర్టును ఆశ్రయించిన వైయస్సార్ సీపీ
- రాష్ట్రాన్ని తగలబెడుతున్నారు.. కచ్చితంగా కేంద్రబలగాలు ఏర్పాటు చేయాల్సిందేని వినతి
- మిథున్ రెడ్డిని ఫోన్లో పరామర్శించిన వైయస్ జగన్
- స్థానిక సంస్థల ఎన్నికల్లో తొలిరోజే టీడీపీ రాక్షసకాండ

- మిగతా 2-6 పేజీల్లో..

హింసతో ప్రజాస్వామ్యాన్ని అణచలేరు!

- పుంగనూరులో ఎంపీ మిథున్‌రెడ్డిపై దాడిని తీవ్రంగా ఖండించిన వైయస్ జగన్
- ఎంపీ మిథున్‌రెడ్డికి ఫోన్ చేసి పరామర్శించిన వైయస్సార్‌సీపీ అధినేత



- ఎన్నికలు సజావుగా జరగడం చంద్రబాబుకు ఇష్టం లేదు
- రెండున్నరేళ్ల పాలనపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత
- ఓటమి భయంతోనే దాడులు, దౌర్జన్యాలకు పాల్పడుతున్నారు
- రాష్ట్రాన్ని జంగిల్ రాజ్‌లా మార్చేశారు
- లోక్‌సభలో పార్టీ నాయకుడికే భద్రత లేకపోతే సామాన్యుల పరిస్థితి ఏమిటి?
- పోలీసు వ్యవస్థను దుర్వినియోగం చేస్తూ అరాచకాలు
- దాడులు జరుగుతున్నా ప్రేక్షకపాత్ర పోషిస్తున్న పోలీసులు
- ఈ అన్యాయాలపై న్యాయపరంగా, చట్టపరంగా పోరాడతాం
- పారామిలటరీ బలగాల పర్యవేక్షణలోనే ఎన్నికలు జరగాలి
- రాష్ట్రంలోని పరిస్థితులను న్యాయస్థానాల దృష్టికి తీసుకెళ్తాం
- ధైర్యంగా, సహనంతో ఎన్నికలను ఎదుర్కొంటాం
- ప్రజలకు మంచి చేసిన చరిత్ర మాది..

హింసతో రాష్ట్రాన్ని నాశనం చేస్తున్న చరిత్ర చంద్రబాబుదని జగన్ ధ్వజం

07



రాయచోటిలో వైయస్సార్‌సీపీ ఆఫీస్‌కు నిప్ప పెట్టిన టీడీపీ గూండాలు



మంటల్లో తగలబడుతున్న కార్లు



ఎంపీ మిథున్ రెడ్డి కాన్వాయ్ పై దాడి చేస్తున్న పచ్చగూండాలు...



చంద్రబాబు సారథ్యంలో రాష్ట్రాన్ని రౌడీ రాజ్యం, జంగిల్ రాజ్ గా మార్చేశారు. స్థానిక సంస్థల ఎన్నికల వేళ రాష్ట్రంలో పచ్చ మూకలు విధ్వంసకాండ మొదలు పెట్టాయి. వైయస్సార్ సీపీ లోక్ సభ నాయకుడు, ఎంపీ మిథున్ రెడ్డిపై అన్నమయ్య జిల్లా పుంగనూరులో టీడీపీ గూండాలు ఏకంగా హత్యాయత్నం చేశారు. నామినేషన్ వేయకుండా అడ్డుకోవడానికి బరితెగించి దాడులకు తెగబడ్డారు. కర్రలు, రాళ్లతో స్వైర విహారం చేశారు. కార్లు ధ్వంసం చేసి తగలబెట్టారు. రాయచోటి వైయస్సార్ సీపీ కార్యాలయంపై దాడి చేసి నిప్పంటించారు. వైయస్సార్ సీపీ కార్యకర్తలు, నాయకులు, ఎంపీ మిథున్ రెడ్డి భద్రతా సిబ్బందినీ వదలకుండా దాడులతో పేట్రేగిపోయారు. నామినేషన్ కేంద్రంలోకి వెళ్లిన మిథున్ రెడ్డిని ఓ గదిలోకి పోలీసులు తీసుకెళ్లగా, గేట్లు బద్దలు కొట్టి మిథున్ రెడ్డిపై దాడికి టీడీపీ మూక ప్రయత్నించింది. 3 గంటల పాటు వేచి ఉన్నా నామినేషన్లు స్వీకరించేందుకు రిటర్నింగ్ అధికారులు ససేమిరా అన్నారు. చివరకు ఎస్పీ వాహనంలో మిథున్ రెడ్డిని తరలించారు. టీడీపీ హింసాకాండపై వైయస్సార్ సీపీ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తింది. ఎన్నికల సంఘం, హైకోర్టును ఆశ్రయించింది. కేంద్ర బలగాలు మోహరించి ఎన్నికలు సజావుగా జరపాలని కోరింది. ఎంపీ మిథున్ రెడ్డికి మాజీ సీఎం వైయస్ జగన్ ఫోన్ చేశారు. చంద్రబాబు ప్రభుత్వ అరాచకాలపై జగన్ ఆగ్రహం వ్యక్తం చేశారు.

పచ్చ మూకల జంగిల్ రాజ్

ఎంపీ మిథున్‌రెడ్డిపై హత్యాయత్నం, కాన్వాయ్‌పై దాడి

పుంగనూరు మున్సిపాలిటీలో స్థానిక సంస్థల ఎన్నికల్లో వైయస్ఆర్‌సీపీ నాయకులు నామినేషన్లు వేస్తుంటే టీడీపీ గూండాలు అడ్డుకున్నారు. ఎంపీ మిథున్‌రెడ్డితో కలిసి నామినేషన్లు వేసేందుకు వెళుతున్న వైయస్ఆర్‌సీపీ నాయకులను టీడీపీ నేతలపై పచ్చమూకలు దాడికి తెగబడ్డాయి. ఈ క్రమంలో మిథున్‌రెడ్డి కాన్వాయ్‌పై రాళ్లు, కర్రలతో దాడి చేయడంతో పాటు వైయస్ఆర్‌సీపీ వాహనాలను ధ్వంసం చేశారు. ఎంపీ మిథున్ రెడ్డి భద్రతా సిబ్బందిలో ఇద్దరు సీఆర్పీఎఫ్ సిబ్బందికి గాయాలయ్యాయి. మిథున్ రెడ్డితో పాటు గన్ మెన్ కు తీవ్ర గాయాలు కాగా ఆస్పత్రికి తరలించారు. నామినేషన్ సెంటర్ చుట్టూ దాదాపు వెయ్యి మందికిపైగా టీడీపీ గూండాలు హల్ చల్ చేశారు. ఎంపీ మిథున్ రెడ్డిని నామినేషన్ కేంద్రంలోని ఓ గదిలోకి పోలీసులు తరలించారు. అయినప్పటికీ గేట్లు బద్దలు కొట్టుకుని వచ్చి ఎంపీపై దాడి చేసేందుకు టీడీపీ మూకలు యత్నించాయి. దాదాపు 3 గంటలకు పైగా మిథున్ రెడ్డి అక్కడే ఉండిపోయారు. అయినా నామినేషన్ స్వీకరించేందుకు అధికారులు సాకులు చెప్పారు.



దాడిలో తీవ్రంగా గాయపడిన సెక్యూరిటీ సిబ్బంది



టీడీపీ గూండాల దాడిలో ధ్వంసమైన వాహనాలు..



నామినేషన్ కేంద్రం వద్ద టీడీపీ గూండాల హల్ చల్



దాడి అనంతరం వైయస్సార్ సీపీ అభ్యర్థితో నామినేషన్ వేయించేందుకు అధికారులతో మాట్లాడుతున్న మిథున్ రెడ్డి

పచ్చ మూకల జంగిల్ రాజ్

ఎన్నికల అధికారుల తీరుపై ఎంపీ మిథున్‌రెడ్డి ఆగ్రహం

పుంగనూరు మున్సిపల్ ఎన్నికల్లో వైయస్ఆర్‌సీపీ అభ్యర్థుల నామినేషన్ల స్వీకరణలో ఎన్నికల అధికారులు అడ్డంకులు సృష్టిస్తున్నారని ఎంపీ మిథున్ రెడ్డి, పార్టీ నాయకులు మండిపడ్డారు. కౌన్సిలర్ అభ్యర్థులతో పాటు మున్సిపల్ చైర్మన్ అభ్యర్థి నామినేషన్లను కూడా స్వీకరించేందుకు అధికారులు అంగీకరించడం లేదని విమర్శించారు. బరిటర్నింగ్ అధికారి నారాయణరెడ్డి వైఖరిపై ఎంపీ మిథున్‌రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. అధికార పార్టీకి అనుకూలంగా వ్యవహరిస్తూ ప్రతిపక్ష అభ్యర్థుల నామినేషన్లను అడ్డుకోవడం ప్రజాస్వామ్య ప్రక్రియకు విఘాతమన్నారు. అభ్యర్థులందరికీ నిబంధనల ప్రకారం నామినేషన్లు దాఖలు చేసే అవకాశం కల్పించాలని డిమాండ్ చేశారు.



ఎంపీ మిథున్ రెడ్డి కాన్వాయ్ పై దాడిలో భాగంగా కర్రలు, రాళ్లు విసురుతున్న గూండాలు

ఎంపీ మిథున్ రెడ్డి పై పచ్చగూండాల దాడి




ఎంపీ మిథున్ రెడ్డి కాన్వాయ్ ను కర్రలతో వెంబడిస్తున్న గూండాలు



ఎంపీ మిథున్ రెడ్డి సెక్యూరిటీ సిబ్బందిపై దాడి చేస్తున్న పచ్చగూండాలు



ఎంపీ మిథున్ రెడ్డి కాన్వాయ్ పై దాడి చేస్తున్న పచ్చగూండాలు...



వైయస్సార్ సీపీ ఆఫీస్ వద్ద కార్లను తగలబెట్టిన టీడీపీ గూండాలు

పచ్చ మూకల జంగిల్ రాజ్

రాయచోటిలో రాక్షసకాండ


ఇది జరుగుతుండగానే రాయచోటి వైయస్సార్ సీపీ కార్యాలయానికి టీడీపీ రౌడీలు వచ్చి కార్లకు నిప్పు పెట్టారు. ఆఫీసుపై దాడి చేశారు. సుమారు 10 వాహనాలకుపైగా దగ్ధమయ్యాయి. పార్టీ ఆఫీసుపై దాడి సమయంలో మాజీ ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్ రెడ్డి అక్కడే ఉన్నారు. ఆయనపై కూడా టీడీపీ గూండాలు హత్యాయత్నం చేశారు.



కార్లపై కర్రలతో కొడుతూ.. పెట్రోల్ పోస్తున్న టీడీపీ గూండాలు



ఘటనా స్థలంలో దగ్ధమైన కారు...



పార్టీ ఆఫీస్ ను పరిశీలిస్తున్న నియోజకవర్గ ఇన్ చార్జ్ గడికోట శ్రీకాంత్ రెడ్డి




కార్లపై కర్రలతో దాడి



కార్లపై కర్రలతో దాడి

కేంద్రానికి వైయస్సార్ సీపీ ఫిర్యాదు

పుంగనూరు ఘటనపై రాష్ట్ర ఎన్నికల సంఘం కార్యాలయానికి వైయస్సార్ సీపీ నేతలు వెళ్లారు. ఎన్నికల నోడల్ అధికారిని కలిసి ఘటన వివరాలు తెలిపారు. టీడీపీ హింసాకాండపై ఫిర్యాదు చేశారు. పుంగనూరు, రాయచోటి ఘటనలకు టీడీపీ రౌడీలే కారణమని, వారిపై చర్యలు తీసుకోవాలని కోరారు. నామినేషన్లు వేయకుండా అడ్డుకుంటున్నారని ఫిర్యాదు చేశారు. మరో వైపు ఇదే ఘటనపై హైకోర్టును వైయస్సార్ సీపీ ఆశ్రయించింది. స్థానిక సంస్థల ఎన్నికల సందర్భంగా అన్ని పోలింగ్ కేంద్రాలు, కౌంటింగ్ కేంద్రాలు, సున్నితమైన నామినేషన్ కేంద్రాల వద్ద తగిన కేంద్ర సాయుధ పోలీసు బలగాలను మోహరింపచేసేలా రాష్ట్ర ఎన్నికల సంఘాన్ని, కేంద్ర హోం శాఖను ఆదేశించాలని కోరుతూ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ దాఖలు చేసిన పిటిషన్ పై విచారణ జరిగింది. పొన్నవోలు సుధాకర్ రెడ్డి వాదనలు వినిపించారు. రాష్ట్రాన్ని తగలబెడుతున్నారని, కచ్చితంగా కేంద్రబలగాలు ఏర్పాటు చేయాల్సిందేనని వాదించారు. పుంగనూరు, రాయచోటి, ధర్మవరం ,తిరుపతి ,కడప లో నామినేషన్ సందర్భంగా జరిగిన విధ్వంసాన్ని ధర్మాసనం దృష్టికి తీసుకెళ్లారు. విధ్వంసానికి సంబంధించి ఫోటోలను ధర్మాసనానికి సమర్పించారు. పుంగనూరు, రాయచోటి, ధర్మవరం, తిరుపతి, కడప లో జరిగిన విధ్వంసం ఘటనపై ధర్మాసనం వివరాలు ఆరా తీసింది. ఎంపీ మిథున్ రెడ్డిపై హత్యాయత్నం, భద్రతా సిబ్బందిపై దాడి ఘటనలపై విచారణ జరిపించాలని, తక్షణమే చర్యలు తీసుకోవాలంటూ వైయస్సార్ సీపీ ఎంపీ మద్దిల గురుమూర్తి కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు ఆయన రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షా, కేంద్ర ఎన్నికల సంఘం, సుప్రీంకోర్టు సీజే, ఎన్ హెచ్ఆర్సీ చైర్మన్ కు లేఖలు రాశారు. రాష్ట్ర ఎన్నికల సంఘానికి కూడా ఫిర్యాదు చేశారు.



MADDILA GURUMOORTHY
MEMBER OF PARLIAMENT (LOK SABHA)
Tirupati Constituency – A.P.

- Member, Parliament Standing Committee Petroleum & Natural Gas
- Member Consultative Committee Ministry of Micro Small & medium Enterprises

Flat No: 202, Narmada Apartments, Dr. B.D. Marg, New Delhi - 110 001
Mob: +91 9985841414
Tel: 011-2334 0219

Lr. No. 368/2026/LB/MP/TPTY Dated: 16-10-2026

To
Shri Narendra Modi Ji,
The Hon'ble Prime Minister of India,
Prime Minister's Office,
New Delhi.

Subject: URGENT APPEAL FOR INTERVENTION - Grave law-and-order failure in Andhra Pradesh, alleged attack causing severe injuries to sitting MP Shri P. V. Mithun Reddy and his security officers, and concerns regarding implementation of the **Andhra Pradesh High Court order dated 15.10.2026.**

Respected Sir,

I respectfully seek your immediate intervention regarding the reported violent attack at Punganur, Annamayya district, Andhra Pradesh, on Shri P. V. Mithun Reddy, sitting Member of Parliament and Floor Leader of the YSR Congress Party in the Lok Sabha.


While proceeding to file nominations during the ongoing local body election process, stones were reportedly pelted at his vehicle and other vehicles, allegedly by supporters of the Telugu Desam Party (TDP). Shri Mithun Reddy and his personal security officers have reportedly sustained severe injuries. Police reportedly fired shots into the air to restore order.

The incident raises serious concerns about the effectiveness of law enforcement, the protection of elected representatives and the ability of candidates to exercise democratic rights without fear. The reported failure to prevent violence of this magnitude demands a transparent explanation from the State Government and immediate corrective action.

I specifically draw your attention to the **Andhra Pradesh High Court order dated 15 October 2026 in *W.P. No. 30103 of 2026.*** The Court addressed the need for safe and free nomination filing and recognised the right of an individual candidate facing a threat to apply to the Election Officer for an alternative nomination location. The reported violence makes it essential to examine whether the State Government and election authorities have taken effective measures to give practical effect to the safeguards recognised by the Court.

If applications by threatened candidates have been ignored, delayed or rejected without proper consideration, such conduct requires immediate examination and corrective action in accordance with the order. The Government must explain how candidates are being protected and what measures have been implemented to prevent further violence.

D. No. 22-4-73/5, Karakambadi Road, Bank Employees Colony, Mangalam, Tirupati, Tirupati District, Andhra Pradesh – 517507.
Landline: +91 877-2899619 / Mobile: +91 9985841414
E-mail : maddila.gurumoorthy@mpls.sansad.in / gurumoorthymptirupati@gmail.com



MADDILA GURUMOORTHY
MEMBER OF PARLIAMENT (LOK SABHA)
Tirupati Constituency – A.P.

- Member, Parliament Standing Committee Petroleum & Natural Gas
- Member Consultative Committee Ministry of Micro Small & medium Enterprises

Flat No: 202, Narmada Apartments, Dr. B.D. Marg, New Delhi - 110 001
Mob: +91 9985841414
Tel: 011-2334 0219

Lr. No. 368/2026/LB/MP/TPTY Dated: 16-10-2026

To
Shri Narendra Modi Ji,
The Hon'ble Prime Minister of India,
Prime Minister's Office,
New Delhi.

Subject: URGENT APPEAL FOR INTERVENTION - Grave law-and-order failure in Andhra Pradesh, alleged attack causing severe injuries to sitting MP Shri P. V. Mithun Reddy and his security officers, and concerns regarding implementation of the **Andhra Pradesh High Court order dated 15.10.2026.**

Respected Sir,

I respectfully seek your immediate intervention regarding the reported violent attack at Punganur, Annamayya district, Andhra Pradesh, on Shri P. V. Mithun Reddy, sitting Member of Parliament and Floor Leader of the YSR Congress Party in the Lok Sabha.

While proceeding to file nominations during the ongoing local body election process, stones were reportedly pelted at his vehicle and other vehicles, allegedly by supporters of the Telugu Desam Party (TDP). Shri Mithun Reddy and his personal security officers have reportedly sustained severe injuries. Police reportedly fired shots into the air to restore order.

The incident raises serious concerns about the effectiveness of law enforcement, the protection of elected representatives and the ability of candidates to exercise democratic rights without fear. The reported failure to prevent violence of this magnitude demands a transparent explanation from the State Government and immediate corrective action.

I specifically draw your attention to the **Andhra Pradesh High Court order dated 15 October 2026 in *W.P. No. 30103 of 2026.*** The Court addressed the need for safe and free nomination filing and recognised the right of an individual candidate facing a threat to apply to the Election Officer for an alternative nomination location. The reported violence makes it essential to examine whether the State Government and election authorities have taken effective measures to give practical effect to the safeguards recognised by the Court.

If applications by threatened candidates have been ignored, delayed or rejected without proper consideration, such conduct requires immediate examination and corrective action in accordance with the order. The Government must explain how candidates are being protected and what measures have been implemented to prevent further violence.

D. No. 22-4-73/5, Karakambadi Road, Bank Employees Colony, Mangalam, Tirupati, Tirupati District, Andhra Pradesh – 517507.
Landline: +91 877-2899619 / Mobile: +91 9985841414
E-mail : maddila.gurumoorthy@mpls.sansad.in / gurumoorthymptirupati@gmail.com

పచ్చ మూకల జంగిల్ రాజ్

ఎంపీ మిథున్ రెడ్డిపై హత్యాయత్నాన్ని తీవ్రంగా ఖండించిన వైయస్సార్ సీపీ నేతలు

దాడులకు బాధ్యత చంద్రబాబు, లోకేశ్‌దే.. : మాజీ మంత్రి పెద్దిరెడ్డి



చిత్తూరు జిల్లా: పుంగనూరులో ఎంపీ మిథున్‌రెడ్డి, వైయస్ఆర్‌సీపీ నాయకులపై జరిగిన దాడుల వెనుక చంద్రబాబు,నారా లోకేశ్ ఉన్నారని మాజీ మంత్రి, వైయస్ఆర్‌సీపీ ఎమ్మెల్యే పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ఆరోపించారు. దాడుల పర్యవసానాలను ప్రభుత్వం ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు.పుంగనూరులో చోటుచేసుకున్న ఘటనలు తీవ్ర ఆందోళన కలిగిస్తున్నాయని పేర్కొన్నారు. వైయస్ఆర్‌సీపీ అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేయకుండా అధికారులు ఇబ్బందులకు గురిచేస్తున్నారని పెద్దిరెడ్డి విమర్శించారు.రిటర్నింగ్ అధికారి నారాయణరెడ్డి వ్యవహారశైలిపై అభ్యంతరం వ్యక్తం చేశారు. ప్రభుత్వం నియంతృత్వ ధోరణితో వ్యవహరిస్తోందని, పోలీసులు టీడీపీ కార్యకర్తలతో కలిసి పనిచేస్తున్నారని ఆరోపించారు. రాజంపేట ఎంపీ మిథున్‌రెడ్డిని సురక్షితంగా బయటకు తీసుకురావాలని పెద్దిరెడ్డి డిమాండ్ చేశారు. ఆయనకు ఏదైనా జరిగితే ప్రభుత్వమే బాధ్యత వహించాల్సి ఉంటుందని హెచ్చరించారు. ఎన్నికల్లో అభ్యర్థులు స్వేచ్ఛగా నామినేషన్లు దాఖలు చేసుకునేలా అధికారులు చర్యలు తీసుకోవాలని, దాడులకు పాల్పడిన వారిపై తగిన చర్యలు చేపట్టాలని కోరారు.

ప్రజాస్వామ్యానికి గొడ్డలిపెట్టు: డాక్టర్ మద్దిల గురుమూర్తి



రాజంపేట ఎంపీ మిథున్‌రెడ్డిపై జరిగిన దాడి ప్రజాస్వామ్యానికి గొడ్డలిపెట్టని తిరుపతి ఎంపీ డాక్టర్ మద్దిల గురుమూర్తి ఆగ్రహం వ్యక్తం చేశారు. తిరుపతిలో భూమన అభినయ్‌రెడ్డిపై దాడి, రాయచోటిలో వైయస్సార్‌సీపీ కార్యాలయానికి నిప్పంటించే ప్రయత్నం వంటి ఘటనలు రాష్ట్రంలో శాంతిభద్రతల పరిస్థితిని ప్రతిబింబిస్తున్నాయని విమర్శించారు. ముందస్తు ఫిర్యాదులు చేసినా పోలీసులు దాడులను అడ్డుకోలేకపోవడం దారుణమన్నారు. రాష్ట్రపతి, ప్రధానమంత్రి, కేంద్ర హోంమంత్రి సహా రాజ్యాంగ సంస్థలు జోక్యం చేసుకుని ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా చర్యలు తీసుకోవాలని కోరారు.

పోలీసులు ప్రేక్షకపాత్ర: కురసాల కన్నబాబు



నామినేషన్ల ప్రక్రియ ప్రారంభమైన గంటల్లోనే కూటమి ప్రభుత్వం ఎన్నికలను ఎలా నిర్వహించాలనుకుంటోందో స్పష్టమైందని మాజీ మంత్రి కురసాల కన్నబాబు విమర్శించారు. ఎంపీ మిథున్‌రెడ్డితోపాటు వైయస్సార్‌సీపీ నాయకులపై రాళ్లు, కర్రలతో దాడులు జరుగుతుంటే పోలీసులు ప్రేక్షకపాత్ర పోషిస్తున్నారని మండిపడ్డారు. పార్టీ కార్యాలయాలను తగలబెట్టడం, వాహనాలను ధ్వంసం చేయడంపై డీజీపీ, హోంమంత్రి సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.స్థానిక పోలీసులపై నమ్మకం లేదని,కేంద్ర పారామిలటరీ బలగాలను మోహరించి ప్రతి పోలింగ్ కేంద్రంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని కోరారు.

ప్రాణాలకు తెగించి పోరాడుతాం: మాజీ మంత్రి గుడివాడ అమర్నాథ్




మిథున్‌రెడ్డిపై దాడిని మాజీ మంత్రి గుడివాడ అమర్నాథ్ తీవ్రంగా ఖండించారు. జెడ్ ప్లస్ భద్రత ఉన్న ఎంపీపై సైతం దాడికి తెగబడటం ఆందోళనకరమని విమర్శించారు. ఎన్ని వ్యవస్థలను ఉపయోగించి అణచివేతకు పాల్పడినా, ప్రజల పక్షాన ప్రాణాలకు తెగించి పోరాటం చేసేందుకు వైయస్ఆర్‌సీపీ సిద్ధంగా ఉందని స్పష్టం చేశారు. కేంద్ర ప్రభుత్వం ఈ ఘటనను తీవ్రంగా పరిగణించాలని కోరారు.

నామినేషన్ వేసే అభ్యర్థులకు రక్షణ కల్పించాలి: మాజీ మంత్రి ఆర్కే రోజా



ఎంపీ మిథున్ రెడ్డి మీద జరిగిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాం. ఎన్నికల్లో కూడా రెడ్‌బుక్ రాజ్యాంగం తీసుకొచ్చారు. ఎన్నికలు ప్రశాంతంగా జరిగితే గెలిచే అవకాశం లేదనే భయంతోనే టీడీపీ శ్రేణులతో చంద్రబాబు, లోకేష్‌లు వైఎస్సార్సీపీ నాయకుల మీద దాడులు చేయిస్తున్నారు. రెండేళ్లలో చేసిన మంచి పని ఒక్కటీ లేదు కాబట్టే, ప్రజల వద్దకు వెళ్లి ఓటు అడగలేక, మా పార్టీ అభ్యర్థుల నుంచి నామినేషన్ పత్రాలు లాక్కుంటున్నారు. అధికారాన్ని అడ్డం పెట్టుకుని వ్యవస్థలను అరాచకాలకు వాడుకుంటున్నారు. నామినేషన్ వేసే అభ్యర్థులకు పోలీసులు పటిష్ట రక్షణ కల్పించాలి.

ప్రజాస్వామ్యం ఖూనీ: లేళ్ల అప్పిరెడ్డి



నామినేషన్ల తొలిరోజే ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసేలా కూటమి నేతలు దాడులకు తెగబడ్డారని ఎమ్మెల్సీ లేళ్ల అప్పిరెడ్డి ఆరోపించారు. మిథున్‌రెడ్డిపై దాడి జరిగే అవకాశముందని ముందుగానే పోలీసులకు సమాచారం ఇచ్చినా పట్టించుకోలేదన్నారు. రాయచోటి, తాడిపత్రి, తిరుపతి, దాచేపల్లి ప్రాంతాల్లో వైయస్సార్‌సీపీ అభ్యర్థులను బెదిరించడం, నామినేషన్లను అడ్డుకోవడం వంటి ఘటనలు చోటుచేసుకున్నాయని ఆరోపించారు.ఆన్‌లైన్‌లో నామినేషన్లు స్వీకరించాలని, అదనపు అధికారులను నియమించాలని రాష్ట్ర ఎన్నికల సంఘాన్ని కోరారు. కేంద్ర బలగాల పర్యవేక్షణలో ఎన్నికలు నిర్వహించకపోతే జరిగే పరిణామాలకు ఎన్నికల సంఘమే బాధ్యత వహించాల్సి ఉంటుందని హెచ్చరించారు.

మిథున్‌రెడ్డిపై దాడి హేయం: అవినాష్



వైయస్ఆర్‌సీపీ ఎంపీ మిథున్‌రెడ్డిపై పుంగనూరులో జరిగిన దాడిని ఎన్టీఆర్ జిల్లా వైయస్ఆర్‌సీపీ అధ్యక్షుడు దేవినేని అవినాష్ తీవ్రంగా ఖండించారు. ఎంపీ స్థాయి ప్రజాప్రతినిధిపై, జెడ్ ప్లస్ భద్రత ఉన్న వ్యక్తిపై దాడి జరగడం రాష్ట్రంలో శాంతిభద్రతల పరిస్థితికి అద్దం పడుతోందని విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం ఈ ఘటనపై సమగ్ర విచారణ జరిపించి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

ఓటమి భయంతోనే టీడీపీ దాడులు: సింహాద్రి రమేష్‌బాబు



పుంగనూరులో మిథున్‌రెడ్డిపై కత్తులు, కర్రలు, రాళ్లతో దాడి చేయడాన్ని అవనిగడ్డ మాజీ ఎమ్మెల్యే, వైయస్ఆర్‌సీపీ సమన్వయకర్త సింహాద్రి రమేష్‌బాబు ఖండించారు. ఓటమి భయంతోనే చంద్రబాబు టీడీపీ శ్రేణులతో దాడులు చేయిస్తున్నారని ఆరోపించారు. పోలీసుల సమక్షంలోనే దాడులు జరుగుతున్నా అధికారులు ప్రేక్షక పాత్ర పోషించడం దారుణమన్నారు. ప్రజలు కూటమి ప్రభుత్వానికి తగిన సమాధానం చెబుతారని పేర్కొన్నారు.

ఎంపీకే రక్షణ లేకపోతే సామాన్యుల పరిస్థితి ఏమిటి?: నారాయణస్వామి



మిథున్‌రెడ్డిపై దాడిని మాజీ ఉప ముఖ్యమంత్రి నారాయణస్వామి, నియోజకవర్గ సమన్వయకర్త కృపాలక్ష్మి తీవ్రంగా ఖండించారు. ప్రజాప్రతినిధికే రక్షణ లేకపోతే సామాన్య ప్రజల పరిస్థితి ఏమిటని ప్రశ్నించారు. స్థానిక సంస్థల ఎన్నికలను స్వేచ్ఛగా, నిష్పక్షపాతంగా నిర్వహించేందుకు కేంద్ర బలగాలను మోహరించాలని, దాడికి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

ప్రజాస్వామ్యంలో నేడు చీకటి రోజు: విజయానందరెడ్డి



పుంగనూరులో మిథున్‌రెడ్డిపై జరిగిన దాడిని విజయానందరెడ్డి ఖండించారు. ఓటమి భయంతోనే టీడీపీ నాయకులు దాడులకు పాల్పడుతున్నారని ఆరోపించారు. అవసరమైతే జిల్లా వ్యాప్తంగా వైయస్ఆర్‌సీపీ కార్యకర్తలు పుంగనూరుకు చేరుకుని ప్రజాస్వామ్య పద్ధతిలో ప్రతిఘటిస్తారని అన్నారు. ఎన్నికల కమిషన్ జోక్యం చేసుకుని నామినేషన్ల ప్రక్రియను స్వేచ్ఛగా నిర్వహించాలని, ప్రజలు భయం లేకుండా తమ ఓటు హక్కును వినియోగించుకునేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

ఓటమి భయంతోనే దాడులు: ధర్మాన కృష్ణదాస్



పుంగనూరులో ఎంపీ మిథున్‌రెడ్డిపై జరిగిన దాడిని,హత్యాయత్నాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు మాజీ డిప్యూటీ సీఎం ధర్మాన కృష్ణదాస్ తెలిపారు. ఓటమి భయంతోనే టీడీపీ నేతలు వైయస్సార్‌సీపీ అభ్యర్థులను భయభ్రాంతులకు గురిచేస్తున్నారని ఆరోపించారు. రాష్ట్రంలో స్వేచ్ఛగా, ప్రశాంతంగా ఎన్నికలు జరిగే పరిస్థితులు లేవని, స్థానిక పోలీసుల పర్యవేక్షణలో నిష్పక్షపాత ఎన్నికలు సాధ్యం కావని పేర్కొన్నారు. కేంద్ర భద్రతా బలగాల పర్యవేక్షణలో ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేశారు.

సాధారణ అభ్యర్థుల పరిస్థితి ఏంటి: జూపూడి ప్రభాకర్‌రావు



జెడ్ కేటగిరీ భద్రత ఉన్న ఎంపీ మిథున్‌రెడ్డిపైనే దాడి జరిగితే సాధారణ అభ్యర్థుల పరిస్థితి ఏమిటని జూపూడి ప్రభాకర్‌రావు ప్రశ్నించారు. నామినేషన్ల తొలిరోజే దాడులకు తెగబడటం కూటమి ప్రభుత్వ ఎన్నికల వ్యూహాన్ని బయటపెట్టిందని విమర్శించారు. పోలీసులు అధికార పార్టీకి ప్రైవేటు సైన్యంలా కాకుండా రాజ్యాంగానికి విధేయులుగా పనిచేయాలని హితవు పలికారు. ఈ దాడులపై నిష్పాక్షిక విచారణ జరిపించాలని, కేంద్ర బలగాలతో ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేశారు.అవసరమైతే ఎన్నికల అక్రమాలపై సుప్రీంకోర్టు వరకు న్యాయపోరాటం చేస్తామని స్పష్టం చేశారు.

పథకం ప్రకారం హైజాక్: టీజేఆర్ సుధాకర్‌బాబు



స్థానిక సంస్థల ఎన్నికలను కూటమి ప్రభుత్వం పథకం ప్రకారం హైజాక్ చేయడానికి ప్రయత్నిస్తోందని మాజీ ఎమ్మెల్యే టీజేఆర్ సుధాకర్‌బాబు ఆరోపించారు. ఎంపీ మిథున్‌రెడ్డిపై దాడిని తీవ్రంగా ఖండించారు. ఎన్నికల సంఘానికి ఫిర్యాదులు చేస్తున్నా స్పందన కనిపించడం లేదని, చెక్కబల్లకు వినతిపత్రం ఇచ్చి వస్తున్నట్లుగా పరిస్థితి తయారైందని వ్యాఖ్యానించారు.చంద్రబాబుకు ప్రజాబలంపై నమ్మకముంటే నిష్పక్షపాతంగా ఎన్నికలు నిర్వహించేందుకు ఎందుకు వెనుకాడుతున్నారని ప్రశ్నించారు.

రాష్ట్రంలో ప్రజాస్వామ్యం ఖూనీ

- స్థానిక సంస్థల ఎన్నికల వేళ రెచ్చిపోయిన టీడీపీ గూండాలు
- పుంగనూరు, రాయచోటి, ధర్మవరం, తిరుపతి, కడపలో వైయస్సార్సీపీ లక్ష్యంగా దాడులు
- వైయస్సార్ సీపీ అభ్యర్థులను నామినేషన్ లు వేయకుండా అడ్డుకోవడానికి కుట్ర
- తిరుపతిలో భూమన అభినయ్ రెడ్డిని అడ్డుకుని, అనుచరులపై దాడి
- వైఎస్సార్‌సీపీ మహిళా అభ్యర్థి చేతిలో నుంచి నామినేషన్ పత్రాలు లాక్కొని చించివేత
- ధర్మవరంలో వైయస్ఆర్సీపీ అభ్యర్థులు సాయికుమార్, పుష్పమణిపై పోలీసుల సమక్షంలోనే దాడి
- నామినేషన్ పత్రాలు లాక్కెళ్లిన బీజేపీ గూండాలు
- కడపలో 30వ డివిజన్ వైయస్ఆర్సీపీ అభ్యర్థి విజయలక్ష్మి నామినేషన్ అడ్డగింత
- నామినేషన్ పత్రాలు లాక్కుని చింపేసిన టీడీపీ గూండాలు
- దాచేపల్లి నగర పంచాయతీ రేసులో ఉన్నవైయస్ఆర్సీపీ అభ్యర్థి కొప్పుల రవిని బలవంతంగా తీసుకెళ్లిన పోలీసులు

రాష్ట్రంలో ప్రజాస్వామ్యం మరోసారి ఖూనీ అయ్యింది. స్థానిక సంస్థల ఎన్నికల వేళ మొదటిరోజు నామినేషన్ల ప్రక్రియలో టీడీపీ కూటమి గూండాలు రెచ్చిపోయారు. వైయస్సార్ సీపీ అభ్యర్థులు నామినేషన్లు వేయకుండా అడ్డుకునేందుకు దాడులు, విధ్వంసాలకు పాల్పడ్డారు.



పుంగనూరులో అరాచకం

శుక్రవారం ఉదయం చిత్తూరు జిల్లా పుంగనూరులో వైయస్సార్సీపీ మున్సిపల్ ఎన్నికల అభ్యర్థులతో నామినేషన్లు వేయించడానికి వెళుతున్న పార్టీ లోక్ సభ పక్ష నేత, ఎంపీ పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి కాన్వాయ్ పై టీడీపీ గూండాలు కర్రలు, బరిసెలు, పెద్ద పెద్ద రాళ్లతో దాడి చేశారు. దాడిలో మిథున్ రెడ్డితో పాటు ఆయన సెక్యూరిటీ సిబ్బంది గాయపడ్డారు. మిథున్ రెడ్డి పార్టీ అభ్యర్థులను నామినేషన్ కేంద్రానికి తోడ్కొని వెళ్లి నామినేషన్లు తీసుకోవాల్సిందిగా అధికారులను కోరారు. అధికారులు అందుకు సహకరించకపోవడంతో నామినేషన్లు తీసుకుంటేనే ఇక్కడి నుంచి కదులుతానంటున్న ఎంపీ మిథున్ రెడ్డి స్పష్టం చేశారు. అంతలో వెయ్యి మందికి పైగా టీడీపీ గూండాలు నామినేషన్ సెంటర్ ను చుట్టుముట్టారు. నామినేషన్ సెంటర్ వద్ద వాహనాలను ధ్వంసం చేసి తిరగబెట్టేశారు. టీడీపీ మూకలు దాడులు చేస్తుంటే పోలీసుల ప్రేక్షకపాత్ర వహించారు. మిథున్ రెడ్డిని బలవంతంగా అక్కడి నుంచి పోలీసులు తరలించారు.

రాయచోటిలో వైయస్సార్ సీపీ కార్యాలయంపై దాడి



రాయచోటిలో వైయస్సార్ సీపీ ఆఫీస్‌కు టీడీపీ గూండాలు నిప్పుపెట్టారు. ఆఫీసు బయట ఉన్న పలు వాహనాలపై టీడీపీ గూండాలు పెట్రోల్ పోసి దహనం చేశారు. కర్రలతో వాహనాలను ధ్వంసం చేశారు. ఆ సమయంలో పార్టీ నియోజకవర్గ ఇన్ ఛార్జి గడికోట శ్రీకాంత్ రెడ్డి పార్టీ ఆఫీసులోనే ఉన్నారు. మొత్తం ఆ ప్రాంతమంతా మంటలు, పొగతో రణరంగంగా మారిపోయింది. అక్కడే ఉన్న పోలీసులు ప్రేక్షక పాత్ర పోషించారు తప్ప టీడీపీ గూండాలను నిలువరించడానికి కనీస ప్రయత్నం చేయలేదు. అనంతరం అగ్నిమాపక సిబ్బంది మంటలను ఆర్పారు.



కడపలో టీడీపీ అరాచకం

కడపలో నామినేషన్ సెంటర్ వద్ద జోనల్ ఇన్‌ఛార్జ్ శ్రీనివాసులురెడ్డి టీడీపీ గూండాలతో వీరంగం సృష్టించారు. వైయస్సార్ సీపీ 30వ డివిజన్ అభ్యర్థి విజయలక్ష్మి నామినేషన్ వేయకుండా అడ్డుకున్నారు. పోలీసుల సమక్షంలోనే టీడీపీ గూండాలు నామినేషన్ పత్రాలు లాక్కుని చింపేశారు. మరో వైయస్సార్ సీపీ అభ్యర్థి బాలస్వామిరెడ్డిపై టీడీపీ గూండాలు దాడి చేశారు. ఆర్వోకి ఇచ్చిన నామినేషన్ పత్రాలను లాక్కుని మరీ చించివేశారు. దాడులపై ఆర్డీఓకు వైయస్సార్ సీపీ నేత రవీంద్రనాథ్‌రెడ్డి, మాజీ మంత్రి అంజాద్ బాషా ఫిర్యాదు చేశారు. తమ అభ్యర్థులకు రక్షణ కల్పించాలని కోరారు.





తిరుపతిలో దాడి

తిరుపతిలో నామినేషన్ కేంద్రం వద్ద టీడీపీ గూండాలు తిరుపతి జిల్లా వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు భూమన అభినయ్ రెడ్డిని అడ్డుకుని, ఆయన అనుచరులపై దాడికి పాల్పడ్డారు. వైయస్సార్ సీపీ కార్పొరేటర్‌గా నామినేషన్ వేయడానికి వచ్చిన మహిళా అభ్యర్థి చేతిలో నుంచి టీడీడీ గూండాలు బలవంతంగా పత్రాల ను లాక్కొని చింపివేశారు.

ధర్మవరంలో టీడీపీ నేతల బరితెగింపు



సత్యసాయి జిల్లా ధర్మవరంలో టీడీపీ గూండాలు బరితెగించారు. వైయస్సార్ సీపీ అభ్యర్థులు సాయికుమార్, పుష్పమణిపై దాడి చేసి వారి నామినేషన్ పత్రాలు లాక్కెళ్లారు.



దాచేపల్లిలో వైయస్సార్ సీపీ నేత కిడ్నాప్

పల్నాడు జిల్లాలో మున్సిపల్ ఎన్నికల్లో మొదటి రోజే కూటమి కుట్రలు మొదలయ్యాయి. దాచేపల్లి నగర పంచాయతీ YSRCP అభ్యర్థి కొప్పుల రవిని పోలీసులు బలవంతంగా తీసుకెళ్లారు.ఆయన నివశిస్తున్న అపార్ట్‌మెంట్‌లో మద్యం బాక్సులు దొరికాయంటూ తప్పుడు కేసు బనాయించి బలవంతంగా తీసుకుపోయారు. రవిని ఎక్కడి తీసుకెళ్లారో ఇంతవరకు పోలీసులు స్పష్టత ఇవ్వలేదు.



హింసతో ప్రజాస్వామ్యాన్ని అణచలేరు!





తాడేపల్లి: రాష్ట్రంలో ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తూ, హింసా రాజకీయాలతో ప్రతిపక్షాలను అణచివేయాలని చంద్రబాబు ప్రభుత్వం ప్రయత్నిస్తోందని మాజీ ముఖ్యమంత్రి, వైయస్సార్‌సీపీ అధ్యక్షుడు వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజల తీర్పును ఎదుర్కొనే ధైర్యం లేకనే అధికార పార్టీ దాడులు, దౌర్జన్యాలకు పాల్పడుతోందని మండిపడ్డారు. పుంగనూరులో వైయస్సార్‌సీపీ లోక్‌సభ పక్ష నాయకుడు, రాజంపేట ఎంపీ పీవీ మిథున్‌రెడ్డి కాన్వాయ్‌పై జరిగిన దాడిని ఆయన తీవ్రంగా ఖండించారు. మిథున్‌రెడ్డికి ఫోన్ చేసి ఘటన వివరాలను అడిగి తెలుసుకున్నారు. రెండున్నరేళ్ల కూటమి పాలనపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత నెలకొందని, ఈ పరిస్థితుల్లో స్వేచ్ఛగా ఎన్నికలు జరిగితే ప్రజాతీర్పు తమకు వ్యతిరేకంగా ఉంటుందన్న భయంతోనే చంద్రబాబు హింసాత్మక రాజకీయాలకు తెరతీశారని ఆరోపించారు. రాష్ట్రాన్ని జంగిల్ రాజ్‌గా మార్చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

ఎంపీకే రక్షణ లేకపోతే ఎలా?


స్థానిక సంస్థల ఎన్నికల నామినేషన్ల సందర్భంగా పుంగనూరులో మిథున్‌రెడ్డి కాన్వాయ్‌పై దాడి జరగడం రాష్ట్రంలో శాంతిభద్రతల పరిస్థితికి నిదర్శనమని వైయస్ జగన్ విమర్శించారు. ప్రజాప్రతినిధిగా, లోక్‌సభలో వైయస్సార్‌సీపీ పక్ష నాయకుడిగా ఉన్న మిథున్‌రెడ్డికే భద్రత కల్పించలేని పరిస్థితుల్లో సామాన్య ప్రజలు, ప్రతిపక్ష అభ్యర్థుల రక్షణకు ఎవరు భరోసా ఇస్తారని ప్రశ్నించారు. ఎన్నికల్లో పోటీ చేయడం ప్రతి రాజకీయ పార్టీకి రాజ్యాంగం కల్పించిన ప్రజాస్వామ్య హక్కని, ఆ హక్కును బలప్రయోగంతో అడ్డుకోవాలని చూడటం దుర్మార్గమని మండిపడ్డారు.

పోలీసు వ్యవస్థ దుర్వినియోగం

రాష్ట్రంలో పోలీసు వ్యవస్థను చంద్రబాబు ప్రభుత్వం రాజకీయ ప్రయోజనాల కోసం ఉపయోగించుకుంటోందని వైయస్ జగన్ ఆరోపించారు. ప్రతిపక్ష నాయకులు, కార్యకర్తలపై దాడులు జరుగుతున్నా పోలీసులు నిస్తేజంగా ఉండిపోవడం దారుణమన్నారు. శాంతిభద్రతలను కాపాడాల్సిన పోలీసు వ్యవస్థ అధికార పార్టీ ఒత్తిళ్లకు తలొగ్గితే ప్రజాస్వామ్యానికి రక్షణ ఎక్కడ ఉంటుందని ప్రశ్నించారు. అధికార దుర్వినియోగానికి పాల్పడుతూ, పోలీసులను అడ్డుపెట్టుకుని ఎన్నికల ప్రక్రియను ప్రభావితం చేయాలనుకోవడం ఏమాత్రం ఆమోదయోగ్యం కాదన్నారు.

ఓటమి భయంతోనే అరాచకాలు

చంద్రబాబు రెండున్నరేళ్ల పాలనపై ప్రజల్లో తీవ్ర అసంతృప్తి ఉందని వైయస్ జగన్ పేర్కొన్నారు. ప్రజల మద్దతు పొందలేమన్న భయంతోనే అధికార పార్టీ నాయకులు దాడులు, దౌర్జన్యాలను ఆశ్రయిస్తున్నారని ఆరోపించారు. ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికలను ఎదుర్కోవాల్సిన ప్రభుత్వం ప్రతిపక్ష అభ్యర్థులను భయభ్రాంతులకు గురిచేయాలని చూడటం సిగ్గుచేటన్నారు. హింసా రాజకీయాలు చంద్రబాబుకు కొత్తేమీ కాదని విమర్శించారు. అధికార బలంతో ఎన్నికలను ఏకపక్షంగా మార్చుకోవాలన్న ప్రయత్నాలను ప్రజలు గమనిస్తున్నారని హెచ్చరించారు.





న్యాయస్థానాల ముందుకు అరాచకాలు

రాష్ట్రంలో జరుగుతున్న అన్యాయాలు, అక్రమాలను వైయస్సార్‌సీపీ సమర్థంగా ఎదుర్కొంటుందని వైయస్ జగన్ స్పష్టం చేశారు. ఎన్నికల సందర్భంగా చోటుచేసుకుంటున్న దాడులు, దౌర్జన్యాలు, అధికార దుర్వినియోగాన్ని న్యాయస్థానాల దృష్టికి తీసుకెళ్తామన్నారు. ప్రజాస్వామ్య హక్కుల పరిరక్షణ కోసం న్యాయపరంగా, చట్టపరంగా అన్ని మార్గాల్లో పోరాటం చేస్తామని వెల్లడించారు. అధికార పార్టీ ఒత్తిళ్లు, బెదిరింపులకు భయపడే ప్రసక్తే లేదని తేల్చిచెప్పారు.

పారామిలటరీ బలగాలతోనే ఎన్నికలు

ప్రస్తుత పరిస్థితుల్లో రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికలు స్వేచ్ఛగా, నిష్పక్షపాతంగా జరగాలంటే పారామిలటరీ బలగాల పర్యవేక్షణ తప్పనిసరని వైయస్ జగన్ అభిప్రాయపడ్డారు. అధికార పార్టీ దౌర్జన్యాలకు అడ్డుకట్ట వేసి ప్రతిపక్ష అభ్యర్థులు నిర్భయంగా ఎన్నికల్లో పాల్గొనే వాతావరణం కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. ఈ అంశాన్ని కూడా న్యాయస్థానాల ముందు ఉంచుతామని స్పష్టం చేశారు. ఎన్ని అడ్డంకులు సృష్టించినా పార్టీ నాయకులు, కార్యకర్తలు ధైర్యం, సహనంతో ఎన్నికలను ఎదుర్కోవాలని సూచించారు.

మంచి చేసిన చరిత్ర మాది

ప్రజలకు మంచి చేయడం, సంక్షేమాన్ని ప్రతి ఇంటికీ అందించడం వైయస్సార్‌సీపీ చరిత్ర అని వైయస్ జగన్ పేర్కొన్నారు. ప్రజల విశ్వాసమే తమ బలమని, హింసతో ఆ విశ్వాసాన్ని చెరిపేయలేరని స్పష్టం చేశారు. తమ పార్టీ ప్రజలకు మంచి చేసిన చరిత్రతో నిలబడితే, చంద్రబాబు హింసా రాజకీయాలతో రాష్ట్రాన్ని నాశనం చేస్తున్నారని విమర్శించారు. దాడులు, బెదిరింపులతో ప్రజాతీర్పును మార్చలేరని, ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించేందుకు వైయస్సార్‌సీపీ అన్ని విధాలుగా పోరాడుతుందని వైయస్ జగన్ స్పష్టం చేశారు.

తాడిపత్రిలో వైయస్ఆర్‌సీపీ అభ్యర్థికి బెదిరింపులు

- పోటీ చేస్తే చంపేస్తామంటూ జేసీ వర్గీయుల హెచ్చరికలు



అనంతపురం: తాడిపత్రిలో టీడీపీ నేత జేసీ ప్రభాకర్‌రెడ్డి వర్గీయులు బరితెగించారని వైయస్ఆర్‌సీపీ శ్రేణులు ఆరోపించాయి. తాడిపత్రి శాస్త్రినగర్‌లో వైయస్ఆర్‌సీపీ కౌన్సిలర్ అభ్యర్థి వేణుగోపాల్ ఇంటి వద్ద జేసీ వర్గీయులు హల్‌చల్ చేసినట్లు పేర్కొన్నాయి. మున్సిపల్ ఎన్నికల్లో పోటీ చేస్తే చంపేస్తామంటూ బెదిరింపులకు పాల్పడ్డారని ఆరోపించాయి.

ఈ ఘటనకు సంబంధించిన దృశ్యాలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారడంతో తాడిపత్రిలో రాజకీయంగా కలకలం రేగింది. ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులను బెదిరిస్తున్నారనే ఆరోపణలపై విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ఘటనపై తాడిపత్రి పోలీసులు ప్రేక్షక పాత్ర పోషిస్తున్నారంటూ పలువురు విమర్శిస్తున్నారు. ఎన్నికలు స్వేచ్ఛగా, ప్రశాంతంగా జరిగేలా పోలీసులు చర్యలు తీసుకోవాలని వైయస్ఆర్‌సీపీ శ్రేణులు డిమాండ్ చేస్తున్నాయి.

దాచేపల్లి మున్సిపల్ చైర్మన్ అభ్యర్థి కొప్పుల రవికుమార్ అక్రమ నిర్బంధం

- నామినేషన్ వేయకుండా అడ్డుకునేందుకే కుట్రలు
- మాజీ ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి ఫైర్



పల్నాడు జిల్లా : స్థానిక సంస్థల ఎన్నికల్లో వైయస్ఆర్‌సీపీ అభ్యర్థులను అడ్డుకునేందుకు కూటమి కుట్రలకు తెరతీసిందని గురజాల మాజీ ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. దాచేపల్లి-నడికుడి నగర పంచాయతీ మున్సిపల్ చైర్మన్ అభ్యర్థి కొప్పుల రవికుమార్‌ను పోలీసులు తెల్లవారుజామున బలవంతంగా తీసుకెళ్లడాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు. వైయస్ఆర్‌సీపీ తరపున నామినేషన్ దాఖలు చేసేందుకు సిద్ధమైన అభ్యర్థిని అక్రమంగా నిర్బంధించారని విమర్శించారు.

కుట్రపూరితంగా కేసులు:

దాచేపల్లి పోలీస్ స్టేషన్‌కు వెళ్లిన కాసు మహేష్‌రెడ్డి, రవికుమార్‌ను ఎందుకు అదుపులోకి తీసుకున్నారని పోలీసులను ప్రశ్నించారు. రవికుమార్ కార్ పార్కింగ్ స్థలంలో మద్యం బాటిళ్లు పెట్టి అక్రమ కేసులో ఇరికించేందుకు ప్రయత్నించారని ఆరోపించారు. తనకుమారుడిని పోలీసులు తీసుకెళ్లడంపై రవికుమార్ తండ్రి సాంబయ్య ఆందోళన వ్యక్తం చేశారని తెలిపారు. రవికుమార్‌ను ఎక్కడికి తీసుకెళ్లారో తెలియక కుటుంబ సభ్యులు ఆందోళన చెందుతున్నారని పేర్కొన్నారు.

బెదిరింపులతో ఏకగ్రీవాలకు యత్నం

ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు బెదిరింపులతో ఎన్నికలను ఏకగ్రీవం చేయాలని చూస్తున్నారని కాసు మహేష్‌రెడ్డి ఆరోపించారు. నామినేషన్లు వేసే అభ్యర్థులకు రక్షణ కల్పించాలని కోరుతూ దాఖలైన పిటిషన్‌పై హైకోర్టులో విచారణ జరగాల్సి ఉందని గుర్తుచేశారు. అక్రమంగా కేసులు నమోదు చేసిన పోలీసులపై ప్రైవేట్ కేసులు వేస్తామని, ప్రజాస్వామ్య పద్ధతిలో నిరసన తెలుపుతామని స్పష్టం చేశారు. ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులకు స్వేచ్ఛగా నామినేషన్లు వేసే అవకాశం కల్పించాలని డిమాండ్ చేశారు.

ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తే సహించేది లేదు : పెద్దిరెడ్డి సుధీర్‌రెడ్డి



సదుం: పుంగనూరులో ఎంపీ మిథున్‌రెడ్డి, ఆయన సిబ్బంది, కాన్వాయ్‌పై జరిగిన దాడిని వైయస్ఆర్‌సీపీ యువ నాయకుడు పెద్దిరెడ్డి సుధీర్‌రెడ్డి తీవ్రంగా ఖండించారు. దాడికి బాధ్యులైన వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో వైయస్ఆర్‌సీపీ అభ్యర్థులను బెదిరిస్తూ, నామినేషన్లు వేయకుండా అడ్డుకుంటున్నారని ఆరోపించారు.

పుంగనూరు మున్సిపాలిటీలో నో డ్యూస్ సర్టిఫికెట్ల జారీలో అధికారులు జాప్యం చేస్తున్నారని విమర్శించారు. ప్రజల మద్దతుతో గెలవాలి తప్ప, బెదిరింపులతో ఏకగ్రీవాలు సాధించడం ప్రజాస్వామ్యం కాదన్నారు. మహిళలకు రూ.1,500 సాయం, 50 ఏళ్లు నిండిన వారికి పింఛన్లు, నిరుద్యోగులకు రూ.3 వేల భృతి వంటి హామీలను అమలు చేయకుండా ఎన్నికల్లో ప్రత్యర్థులను అడ్డుకోవడంపై దృష్టి పెట్టడం విడ్డూరమని అన్నారు. పుంగనూరు నియోజకవర్గంలోని అన్ని వార్డులు, పంచాయతీల్లో స్వేచ్ఛగా, నిష్పక్షపాతంగా ఎన్నికలు నిర్వహించాలని సుధీర్‌రెడ్డి డిమాండ్ చేశారు. వైయస్ఆర్‌సీపీ అభ్యర్థులకు పార్టీ అన్ని విధాలా అండగా ఉంటుందని, ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికలు జరిగితే ప్రజల తీర్పును గౌరవిస్తామని స్పష్టం చేశారు.

ఓటమి భయంతో రాయచోటిలో మంత్రి దౌర్జన్యాలు

- బెదిరింపులతో ఏకగ్రీవాలు చేసుకోవాలని చూస్తున్నారు
- గడికోట శ్రీకాంత్ రెడ్డి ఫైర్
- సొంత బలంపై నమ్మకం లేక ప్రెస్టీజ్ పేరుతో బెదిరింపులు
- మంత్రికి దమ్ముంటే ప్రజాస్వామ్య బద్ధంగా ఎన్నికలు నిర్వహించాలి



రాయచోటి: స్థానిక సంస్థల ఎన్నికల్లో ఓటమి భయంతో మంత్రి రాంప్రసాద్ రెడ్డి వర్గీయులు రాయచోటిలో అరాచకాలు, బెదిరింపు రాజకీయాలకు దిగుతున్నారని వైఎస్సార్సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడికోట శ్రీకాంత్ రెడ్డి తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. రాయచోటిలో ఆయన మీడియాతో మాట్లాడుతూ 44 వార్డుల్లో నామినేషన్లు వేయడానికి వస్తున్న వైఎస్సార్సీపీ అభ్యర్థులకు ఫోన్లు చేసి భయభ్రాంతులకు గురిచేయడమే కాకుండా, కుల ధ్రువీకరణ పత్రాలు, నో డ్యూస్ సర్టిఫికెట్లు ఇవ్వకుండా అధికారులపై తీవ్ర ఒత్తిళ్లు తెచ్చి మధ్యాహ్నం 3 గంటలకే వారిని మాయం చేస్తున్నారని ధ్వజమెత్తారు. సొంత బలంపై నమ్మకం లేక దౌర్జన్యాలతో ఏకగ్రీవాలు చేసుకోవాలని చూస్తున్నారని, బడుగు, బలహీన వర్గాల ఇళ్లపై దాడులు చేస్తూ పోలీసులను సైతం బూతులు తిడుతూ చిన్నచూపు చూస్తున్నారని ఆయన అసహనం వ్యక్తం చేశారు. "నీకు దమ్ముంటే, ధైర్యమైతే ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికలు జరిపించు.. మేము ప్రచారం కూడా చేయం, మెజారిటీ స్థానాలు గెలవకపోతే రాజకీయాల నుంచే వైదొలుగుతాం" అంటూ మంత్రికి సవాల్ విసిరారు. గతంలో వైఎస్సార్సీపీ హయాంలో రాయచోటిని జిల్లా కేంద్రంగా మార్చడం, మున్సిపాలిటీని స్పెషల్ గ్రేడ్ చేయడం, వేల మందికి ఇళ్ల పట్టాలు ఇవ్వడం నిజమైన ప్రెస్టీజ్ అని, అవేవి చేయని వీరు ఇప్పుడు కరువు పరిస్థితులను గాలికొదిలి అభ్యర్థులను భయపెట్టడమే పనిగా పెట్టుకున్నారని విమర్శించారు. ఆయన ఇంకా ఏమన్నారంటే...

రాయచోటిలో బడుగు, బలహీన వర్గాలకు చెందిన వ్యక్తుల ఇళ్లపై దాడులు చేయడం, వారిని గాయపరచడం, మరోసారి దాడులకు పాల్పడుతున్నారనే ఆరోపణలు తీవ్ర ఆందోళన కలిగిస్తున్నాయి. రాజకీయ కక్షలతో సామాన్య ప్రజలను, వారి కుటుంబాలను వేధించడం ప్రజాస్వామ్యానికి విరుద్ధం. బాధితులకు న్యాయం చేసి, దాడులకు పాల్పడిన వారిపై చట్టప్రకారం చర్యలు తీసుకోవాలి. పోలీసు అధికారులు, ప్రభుత్వ యంత్రాంగంపై రాజకీయ ఒత్తిళ్లు తీసుకొస్తూ, విధుల్లో ఉన్న అధికారులను దూషించి అవమానిస్తున్నారు. పోలీసులు, అధికారులు స్వేచ్ఛగా విధులు నిర్వహించేలా ప్రభుత్వం చర్యలు తీసుకొని, ప్రజల భద్రతకు భరోసా కల్పించాలి. ప్రెస్టీజ్ అంటే ప్రజలను బెదిరించి, నామినేషన్లు వేయకుండా అడ్డుకుని ఏకగ్రీవాలు చేసుకోవడం కాదు..ప్రజల మద్దతుతో ఎన్నికల్లో గెలిచి నిరూపించుకోవడం. మహిళలకు ఇచ్చిన హామీలు అమలు చేయడంలో, పేదలకు పెన్షన్లు అందించడంలో చూపని ప్రెస్టీజ్‌ను ప్రతిపక్ష అభ్యర్థులను బెదిరించడంలో ఎందుకు చూపిస్తున్నారు? ఎన్నికల సమయంలో మహిళలకు రూ.15 వేలు ఇస్తామని, పెన్షన్లు అందిస్తామని హామీలతో నమ్మించి మోసం చేసిన కూటమి నేతలకు ఇప్పుడు ఏకగ్రీవాల పేరుతో ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసే నైతిక హక్కు లేదు. ప్రజాస్వామ్యాన్ని కాపాడటం కోసం నా ప్రాణాలను సైతం అడ్డుపెడతాను. నామినేషన్లు వేసే ప్రతి అభ్యర్థికి, నాయకుడికి వైఎస్సార్సీపీ తరపున అన్ని విధాలా అండగా ఉంటాను. ఈ పదవులు కేవలం మరో రెండేళ్లే ఉంటాయని గుర్తుంచుకోండి. రాబోయే వైఎస్సార్సీపీ ప్రభుత్వంలో అక్రమాలకు పాల్పడిన నాయకులు, అధికారులు చట్టపరమైన పరిణామాలను ఎదుర్కోవాల్సి వస్తుంది. ఎన్నికల కమిషన్, అధికారులు ఎలాంటి ఒత్తిళ్లకు లొంగకుండా నిష్పక్షపాతంగా వ్యవహరించి, రాయచోటి ప్రజలు స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించుకునేలా ఎన్నికలు నిర్వహించాలని గడికోట శ్రీకాంత్ రెడ్డి డిమాండ్ చేశారు.

ఇది ముమ్మాటికీ ప్రభుత్వ దాడే!



- పుంగనూరులో ఎంపీ మిథున్‌రెడ్డిపై హత్యాయత్నం!
- వైయస్ఆర్‌సీపీ నేతలు లేళ్ల అప్పిరెడ్డి, మనోహర్‌రెడ్డి ధ్వజం

తాడేపల్లి: స్థానిక సంస్థల ఎన్నికల నామినేషన్ల తొలిరోజే పుంగనూరులో ఎంపీ పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డిపై దాడి జరగడాన్ని వైయస్ఆర్‌సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, ఎమ్మెల్సీ లేళ్ల అప్పిరెడ్డి, పార్టీ లీగల్ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు మనోహర్‌రెడ్డి తీవ్రంగా ఖండించారు. ఎన్నికల్లో వైయస్ఆర్‌సీపీని ప్రజాస్వామ్యబద్ధంగా ఎదుర్కోలేకే కూటమి ప్రభుత్వం దాడులు, బెదిరింపులు, అక్రమ కేసులకు పాల్పడుతోందని విమర్శించారు. ప్రజలకు ఓటు వేసే హక్కు, అభ్యర్థులకు పోటీ చేసే అవకాశం కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని స్పష్టం చేశారు. పుంగనూరుతోపాటు దాచేపల్లి, తాడిపత్రి, పత్తికొండ, రాయచోటి, తిరుపతి తదితర ప్రాంతాల్లో వైయస్ఆర్‌సీపీ నాయకులు, అభ్యర్థులపై దాడులు, బెదిరింపులు, నిర్బంధాలు చోటుచేసుకుంటున్నాయని నేతలు ఆరోపించారు. దాచేపల్లిలో మున్సిపల్ చైర్మన్ అభ్యర్థి కొప్పుల రవికుమార్‌ను పోలీసులు తీసుకెళ్లి అక్రమ కేసు పెట్టారని, ఈ వ్యవహారంపై హైకోర్టును ఆశ్రయించాల్సి వచ్చిందని మనోహర్‌రెడ్డి తెలిపారు. తాడిపత్రిలో అభ్యర్థులపై కేసులు, పత్తికొండలో మాజీ ఎమ్మెల్యే శ్రీదేవి కుమారుడి అరెస్టు, రాయచోటిలో రిజర్వుడ్ స్థానాల అభ్యర్థులను బెదిరిస్తున్నారనే ఆరోపణలు, తిరుపతిలో మీడియా కెమెరామన్‌పై దాడి వంటి ఘటనలు ఆందోళన కలిగిస్తున్నాయని పేర్కొన్నారు. రాష్ట్రంలో స్వేచ్ఛాయుత, నిష్పక్షపాత ఎన్నికలు జరిగేలా రాష్ట్ర ఎన్నికల సంఘం తక్షణమే జోక్యం చేసుకోవాలని లేళ్ల అప్పిరెడ్డి, మనోహర్‌రెడ్డి డిమాండ్ చేశారు. అవసరమైన చోట పారామిలిటరీ బలగాలను మోహరించి, పోలీసు యంత్రాంగాన్ని ఎన్నికల సంఘం తన నియంత్రణలోకి తీసుకోవాలని కోరారు. నామినేషన్లకు అవసరమైన కుల ధ్రువీకరణ పత్రాల విషయంలో అభ్యర్థులకు ఎదురవుతున్న ఇబ్బందులను తొలగించాలని విజ్ఞప్తి చేశారు. దాడులకు బాధ్యులైనవారితోపాటు వాటికి సహకరించిన అధికారులపై చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని, ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం న్యాయపోరాటం కొనసాగిస్తామని స్పష్టం చేశారు.



విజయనగరం మేయర్ అభ్యర్థిగా కోలగట్ల శ్రావణి నామినేషన్

విజయనగరం: విజయనగరం మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ అభ్యర్థిగా వైయస్ఆర్‌సీపీ మహిళా విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, మాజీ డిప్యూటీ మేయర్ కోలగట్ల శ్రావణి నామినేషన్ దాఖలు చేశారు. వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆశీస్సులతో పాటు పార్టీ సీనియర్ నాయకులు బొత్స సత్యనారాయణ, మాజీ డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి, జిల్లా అధ్యక్షుడు బెల్లాన చంద్రశేఖర్, ఎమ్మెల్సీ సురేష్‌బాబు మద్దతుతో ఆమె ఈరోజు నామినేషన్ వేశారు. పార్టీ నాయకత్వం తనపై ఉంచిన నమ్మకంతో మేయర్ అభ్యర్థిగా బరిలోకి దిగిన కోలగట్ల శ్రావణి, ఎన్నికల ప్రక్రియలో భాగంగా నామినేషన్ దాఖలు చేశారు. మాజీ డిప్యూటీ మేయర్‌గా, పార్టీ మహిళా ప్రధాన కార్యదర్శిగా పనిచేసిన ఆమెకు పార్టీ నాయకుల మద్దతు లభించింది. స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో విజయనగరంలో వైయస్ఆర్‌సీపీ అభ్యర్థుల నామినేషన్ల ప్రక్రియ కొనసాగుతోంది.